ప్రజాశక్తి

బుధవారం 8 మే 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కావలి అందరినీ ఆదరించింది..!

- 7 సార్లు కాంగ్రెస్
- 3 సార్లు టిడిపి
- 2 సార్లు ఇండిపెండెంట్
- 1952-2024 ఎన్నికల రివ్యూ



కలికి యానాదిరెడ్డి



రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



బీద మస్తాన్‌రావు

కావలి నియోజకవర్గంలో కాంగ్రెస్, టిడిపి, ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. అందరినీ కావలి ఓటర్లు ఆదరించారు. 1952 నుంచి జరిగిన ఎన్నికల్లో ఏడు సార్లు కాంగ్రెస్, మూడు సార్లు టిడిపి, రెండు సార్లు ఇండిపెండెంట్లు విజయం సాధించారు. నాలుగుసార్లు కలికి యానాదిరెడ్డి విజయం సాధించి రికార్డు సృష్టించారు. ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, వైసిపి, ఇండిపెండెంట్ అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడుతున్నారు.. విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కావలి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు ఎక్కువ సార్లు విజయం సాధించారు. ఈ నియోజకవర్గం నుంచి కలికి యానాదిరెడ్డి నాలుగుసార్లు అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిచారు. 1952లో తొలిసారి కావలి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో బిఆర్‌రెడ్డి (కెఎంపిపి) కాంగ్రెస్ అభ్యర్థి రేబాల. ధశరధరామిరెడ్డిపై విజయం సాధించారు. 1955లో బిఆర్‌కె రెడ్డి (ప్రజాపార్టీ) సిపిఐ అభ్యర్థి ఎ.ఆర్.రెడ్డిపై విజయం సాధించారు. 1960 కావలిలో ఉప ఎన్నికలు జరిగాయి. ఆఎన్నికల్లో రేబాల దశరధ రామిరెడ్డి (కాంగ్రెస్) టి.ఆర్ కృష్ణయ్య (ఇండి)పై విజయం సాధించారు. ఆ సమయంలో దశరధ రామిరెడ్డి అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. జిల్లా నుంచి ఎన్నికైన స్పీకర్‌గా ఆయన కీర్తికెక్కారు. 1962లో జరిగిన ఎన్నికల్లో ఈ నియోజకవర్గాన్ని ఎస్‌టిలకు కేటాయించారు. వై.పెంచలయ్య (కాంగ్రెస్) ఇండిపెండెంట్ అభ్యర్థి సి.పెంచలయ్యపై గెలిచారు. 1967లో ఈ నియోజకవర్గం జనరల్‌గా మారింది. జి.సుబ్బానాయుడు (ఇండి) కాంగ్రెస్ అభ్యర్థి జి.సి.కొండయ్యపై విజయం సాధించారు. 1972లో గొట్టిపాటి కొండపనాయుడు (ఇండి) ఇండిపెండెంట్ అభ్యర్థి ఎ.పి.వి రెడ్డిపై విజయం సాధించారు. ఈఎన్నికల్లో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ పడడం గమనార్హం. 1978లో జరిగిన ఎన్నికల్లో రాజకీయాల్లో కలికి యానాదిరెడ్డి వచ్చారు. ఆ ఎన్నికల్లో



వంటేరు వేణుగోపాల్‌రెడ్డి



మాగుంట పార్వతమ్మ

కాంగ్రెస్‌పార్టీ తరపున పోటీచేసిన ఆయన ఇండిపెండెంట్ అభ్యర్థి గొట్టిపాటి కొండపనాయుడుపై విజయం సాధించారు. 1983లో ఎన్‌టి రామారావు పార్టీ పెట్టడంతో కొత్తవారు పార్టీలోకి వచ్చారు. పి.వెంగళరావు (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి కలికి యానదిరెడ్డిపై ఘన విజయం సాధించారు. ఎన్‌టి రామారావు ప్రభావంతో టిడిపి అభ్యర్థి సుమారు 10 వేల ఓట్ల భారీ మెజార్టీ సాధించారు. 1985లో కలికి యానాదిరెడ్డి (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి ఎం.వెంకటనారాయణపై పది వేల మెజార్టీతో గెలిచారు. 1989 నాటికి టిడిపికి ఎదురుగాలి వీచింది. ఈ ఎన్నికల్లోనూ కలికి యానాదిరెడ్డి (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి పి. వెంగళరావుపై సుమారు 10 వేల మెజార్టీతో గెలిచారు. 1994లో .

2లో

మేం ఎప్పుడూ ప్రజలతోనే ఉన్నాం..!

40 ఏళ్ల అనుబంధం : మూలం రమేష్

" మేం ఎప్పుడు ప్రజలతోనూ కలిసి నడుస్తున్నాం.. మా పార్టీ వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుంది..నెల్లూరు నగరంలో జరిగిన అభివృద్ధిలో సిపిఎం పాత్ర ఎంతో కీలకమైంది. ఇది మేం చెప్పనవసరం లేదు.. నగర ప్రజలు చెబుతారు " అని నెల్లూరు నగరం సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ అన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికల సందర్భంగా "ప్రజాశక్తి"కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు..



మూలం రమేష్, సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రశ్న - నెల్లూరు నగరం నుంచి పోటీలో ఉన్నారు. ప్రజలను ఏమని ఓట్లు అడుగుతున్నారు.?.

జ– నేను విద్యార్థి ఉద్యమం నుంచి ఇక్కడ పనిచేస్తున్నా... 1986లో ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడిగా నా ఉద్యమ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజలతోనే ఉన్నాను. అనేక పోరాటాలు చేశాను. సిపిఎం నిర్వహించే అన్ని సామాజిక, కార్మిక, కర్షక, ప్రజా ఉద్యమాల్లో వారి తరపున పోరాటం చేశాను. అది నగర ప్రజలకు తెలుసు. సిపిఎం విశిష్టత అవగాహన ఉంది. అందుకే మా పార్టీ గురించి చెప్పి ఓట్లు అడుగుతున్నాను.. 40 ఏళ్లుగా సిపిఎంలో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్నా,

2లో

నేడు బివి రాఘవులు రాక

నర్తకి సెంటర్‌లో బహిరంగ సభ



బివి. రాఘవులు, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఇండియా బ్లాక్ అభ్యర్థుల విజయం కోసం సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు నేడు నగరానికి రానున్నారు. ఈమేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక నర్తకి సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో ఆయన పాల్గొంటారని తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కె.రాజు, నెల్లూరు నగర సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు డి.రమాదేవి, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యలు ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. ప్రజలు ఈసభను విజయవంతం చేయాలని కోరారు.

ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుకు కృషి

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడులో మామిడి పరిశోధన కేంద్రం, 70 కోట్లతో మామిడి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని నెల్లూరు వైసిపి పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు.కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండల కేంద్రంలో మంగళవారం ఎంపి అభ్యర్థి విజయ సాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా వైఎస్ఆర్ సిపి అభ్యర్థులకు ప్రజలు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు..



ప్రజలకు అభివాదం చేస్తున్న విజయసాయిరెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్

2లో

అమరావతే రాజధాని : వేమిరెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి :టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం దుత్తలూరులోని కృష్ణ మందిరం నుంచి దుత్తలూరు సెంటర్ వరకు మండల నాయకత్వంతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితోపాటు ఉదయగిరి నియోజకవర్గ కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ ఎంఎల్‌ఎలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్, మేకపాటి శాంతి కుమారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొబ్బూరి వెంగళరావు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో భారీగా బాణా సంచాలు పేల్చి పూల వర్షం కురిపిస్తూ గజమాలతో అతిథులను ఘనంగా సన్మానించి బ్యాండ్ మేళంతో స్వాగతం పలికారు. జిల్లా ఉమ్మడి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం, కూటమి ఎన్నికల్లో విజయం సాధిస్తే ప్రధానమంత్రి



ప్రచారంలో అభివాదం చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల సురేష్

2లో

ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

8లో

పీపుల్స్ మేనిఫెస్టో బుక్ లెట్ ఆవిష్కరణ

8లో

బిజెపి పాలనలో ముస్లిములకు అన్యాయం

8లో

నేడు పోస్టల్ బ్యాలెట్‌కు చివరి రోజు ..!

- 95 శాతం పోలింగ్ పూర్తి
- ఆర్ఒ కేంద్రాల్లో ఫాం 12 ఇవ్వండి
- ఎన్నికల సిబ్బందిని ఉపయోగించుకోండి: కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటున్నారు. మంగళవారం సాయంత్రానికి సుమారు 95 శాతం పోలింగ్ జరిగింది. ఈనెల 5నుంచి 8 తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ కోసం జిల్లా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ మరోసారి ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి విజ్ఞప్తిచేశారు. 5,6,7 తేదీల్లో భారీగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని, ఎన్నికల సంఘం ఆదేశాలతో నేడు ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆర్ఒ కేంద్రాల్లో ఫాం 12 ఇవ్వవచ్చునని హరి నారాయణన్ కోరారు. జిల్లా వ్యాపితంగా వంద శాతం పోలింగ్ జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలిగినా వెంటనే దానిని పరిష్కరించి అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూస్తున్నారు. జిల్లా వ్యాపితంగా 8 నియోజకవర్గాల్లో తొమ్మిది కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇతర జిల్లా అధికారులు సైతం బ్యాలెట్ వినియోగించుకునేలా చూస్తున్నారు. మంగళవారం రాత్రి వరకు అందిన సమాచారం మేరకు భారీగా నమోదు చేసనట్లు తెలిసింది. నెల్లూరు నగరంలో మంగళ వారం సాయంత్రానికి 95.70 శాతం నమో దైంది. మొ త్తం ఓటర్లు 2419 మంది కాగ, ఇందులో ఐదో తేదీ 33 శాతం, 6వతేదీ 40.34 శాతం, 95 శాతం వరకు నమోదైంది .నేడు మిగిలిన ఐదు శాతం పోలింగ్ జరిగేలా అధికారులు

2లో



మున్సిపల్ కార్యాయంలో కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అదికారి హరినారాయణన్

అమరావతే రాజధాని : వేమిరెడ్డి

మొదటి పేజీ తరువాయి

నరేంద్ర మోడీ రాజ మహేంద్రవరం సభలో ప్రకటించిన విధంగా అమరావతి రాజధానిగా ఉంటుందన్నారు. రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలన్నారు. రాష్ట్రానికి దశదిశ మార్చగలిగిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు బ్రాండ్‌ను అధికారంలోనికి తీసుకొస్తే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని యువతకు ఉద్యోగాలు దొరుకుతాయన్నారు. ముందుగా ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి వేరే కారణాలు అవసరం లేదని మంచినీటి సమస్య ఒక్కటే చాలన్నారు. నిత్యావసరమైన మంచి నీటిని అందించలేని ఈ ప్రభుత్వం ఈ నాయకులు మనకు అవసరం లేదన్నారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 50 గడపలు ఉన్న ప్రతి గ్రామంలో మంచినీటి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. అభ్యర్థులను చూసి ప్రజలు ఓటు వేయాలని ప్రార్థించారు. అమృత ఘడియలు ఆసన్నమయ్యాయని మంచికాలం ముందుందన్నారు. మాజీ ఎంఎల్ఎలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ ధర్మరాజు లాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపి అభ్యర్థిగా గెలిపించుకుంటే ఉదయగిరి అగ్రగామిగా నిలుస్తుందన్నారు. నిత్యం కేసులతో కోర్టుల చుట్టూ తిరిగే విజయసాయిరెడ్డి కావాలో పెద్దన్నలాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావాలో ప్రజలే తేల్చుకోవాలని తెలిపారు. ముందుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు చెంచల బాబు యాదవ్, శాంతి కుమారి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో ఆడబిడ్డలకు అన్యాయం జరిగిందని తెలిపారు. మద్యపాన నిషేధం అని తెలిపి కల్తీ మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ ఎంతోమంది ఆడబిడ్డల పసుపు కుంకాలు తీసిన వైసిపి ప్రభుత్వానికి చమర గీతం పాడాలన్నారు. ప్రజారోగ్యం కోసం ఎన్‌టిఆర్ సంజీవిని ఆరోగ్య రథంతో 29వేల మందిని పరీక్షించి ఎంతోమంది ప్రాణాలను కాపాడి మెట్ట ప్రాంతంలో వైద్య సేవలు అందించిన మన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను తాగునీటి ప్రదాత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని బ్యాలెట్ పై రెండో నెంబర్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు వేనాటి సతీష్ రెడ్డి, మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం, చీకుర్తి రవీంద్రబాబు, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, కంభం అనసూయమ్మ, ఉండేలా గురవారెడ్డి, జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, చేజర్ల భాస్కర్ రెడ్డి, చేజర్ల మల్లికార్జున, బిజెపి అధ్యక్షులు హరి గోపాల్, జనసేన అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్నకుమార్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుకు కృషి

మొదటి పేజీ తరువాయి

సందర్భంగా విజయ సాయిరెడ్డి మాట్లా డుతూ.. పొరపాటున టిడిపి అధికా రంలోకి వస్తే, అమలు కాని హామీలు అమలు చేయక పోగా ప్రస్తుతం ఉన్న పథకాలను రద్దు చేస్తార న్నారు.. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు.. సిఎం జగన్‌పై చంద్రబాబు అనవసర వ్యాఖ్యలు చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎదుట వ్యక్తిని గౌరవం ఇవ్వని 40 ఏళ్ల అనుభవం ఎందుకని చంద్ర బాబుని ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమం విష యంలో ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో 87 శాతం ఇళ్లకు ఏదొక రూపంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని, జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమం సమతుల్యం చెసుకుంటూ సుపరిపాలన సాగించాయని వెల్లడించారు.. ఉలవ పాడులో మామిడి పరిశోధన కేంద్రం ఏర్పాటుకు కషి చేస్తానన్నారు.70 కోట్లతో మామిడి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.నెల్లూరులో పారిశ్రామిక వేత్తలు హైదరాబాదు, కర్ణాటక, తమిళనాడులో పెట్టుబడులు పెడుతున్నారన్నారు. వారందరిని నెల్లూరుకి తీసుకొచ్చి పెట్టు బడులు పెట్టించి పారిశ్రా మిక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు..ఐటి, సేవా రంగం కోసం ఐటి హబ్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.నెల్లూరులో టిడిపి నాయకత్వం లేదు..మా పార్టీ నుండి వెళ్లిన వాళ్లకే టిడిపి అభ్యర్థులుగా పోటీ చేయి స్తున్నారన్నారు. జగన్ ని విమర్శించే,ప్రశ్నించే అర్హత ప్రత్యర్థి పార్టీ ఎంపి అభ్యర్థికి లేదన్నారు. ఆయనకు జగన్ ఎంతో గౌరవం ఇచ్చారని, ఆయన సతీమణికి సీటు ఇవ్వ లేదని పార్టీ విడిచి వెళ్లాడన్నారు. కందు కూరులో బిసికి,నెల్లూరు సిటీలో ముస్లింకి సీటు ఇచ్చారనే నెపంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ మారాడని చెప్పారు. టిడిపి అభ్య ర్థుల అనుచరులతో డబ్బులు పంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని,ఇస్తే తీసు కొని వైసిపికి ఓటేయాలన్నారు. మహిధర్ రెడ్డి ఆశీస్సులు మా ఇద్దరు అభ్యర్థులపై ఉన్నా యన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రతినిధులుగా మీ ముం దుకు వచ్చామని మమ్మల్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటుందని, దీనిపై చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కందుకూరు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి బుర్రా మదు సూధన్ యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా,జగన్ ఆశీస్సు లతో మీ ముందుకు వచ్చాను ఆశీర్వదిం చాలని కోరారు.. గతంలో ఇచ్చిన హామీలను చంద్ర బాబు ఎప్పుడు నెరవేర్చ లేదన్నారు. ఇప్పుడు అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తు న్నాడని మండిపడ్డారు. సిఎం జగన్ 2019 నుండి ఇప్పటి వరకు సంక్షేమ పాలన సాగిస్తు న్నారు.. జగన్ పాలనలో జరిగిన మంచిని గుర్తు చేసుకోని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.బీదా మస్తాన్ రావు మాట్లాడుతూ.. సామజిక న్యాయం అమ లులో భాగంగా సిఎం జగన్ బీసి అభ్యర్థి అయిన బుర్రా మధుసూదన్ యాదవ్ ని అభ్యర్థిగా నిల బెట్టారని చెప్పారు.సామాజిక న్యాయం జరిగేది ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నేనని చెప్పారు.జూపూడి ప్రభాకర్ పాల్గొన్నారు.

గుడ్లూరులో...

ప్రజాశక్తి-గుడ్లూరు : ఎన్నికల్లో తమను ఆదరిస్తే అభివద్ధి పనులు చేసి చూపిస్తామని నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన ప్రజా వేదికపై మంగళవారం సాయంత్రం ఆయన మాట్లాడారు. ఆయనతోటి కందుకూరు నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, నేతలు బీద మస్తానరావు, జూపూడి ప్రభాకర్ రావు పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నాడు. తొలుత విజయ్ సాయి రెడ్డి గుడ్లూరు చేరుకోగానే కార్యకర్తలు, భారీ ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. స్థానిక సినిమా హాల్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. గుడ్లూరు మెయిన్ బజార్లో ర్యాలీ సాగింది. జెడ్‌పిటిసి కె బాపిరెడ్డి ,మండల వైసిపి నాయకులు గొర్ల రమేష్, గాజుల కిషోర్ ,చిట్టాలి రవీంద్ర, కాపులురి కష్ణ యాదవ్ ,సుబ్బరాయుడు ఉన్నారు.

మేం ఎప్పుడూ ప్రజలతోనే ఉన్నాం..!

మొదటి పేజీ తరువాయి

అందుకే మీ కోసం మరింత గట్టిగా పనిచేస్తామని చెబుతున్నాం..

ప్రశ్న- అధికార పార్టీ అండతో ఖలీల్, డబ్బుతో పి. నారాయణ పోటీపడుతున్నారు మీరు. ?

జ– మాకు ప్రజలు ఉన్నారు. వారి కోసం పనిచేశాం. అదే చెబుతున్నాం. నెల్లూరు నగరంలో జరిగిన అభివృద్ధిలో అధికారపార్టీల ప్రమేయం ఎంతుందో, అంతకంటే ఎక్కువ మా పార్టీ పోరాటం ఉంది. నిరుపేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు, రేషన్‌కార్డులు, దోమల నివారణ, విజయ మహల్ గేట్ వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేయడంలో మా పార్టీ పోరాటం చేసింది. ఒక రోజు, రెండు రోజులు కాదు. రోజులు, వారాలు,నెలల తరబడి ఆందోళనలు జరిగాయి. మా పార్టీ కార్యకర్తలు లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు పెట్టించుకున్నారు. జైలుకు వెళ్లారు. ఈ విషయాలు నగర ప్రజలు గుర్తిస్తున్నారు. డబ్బు, అధికారమే కాదు. ప్రజలు నమ్మితే ఏదైనా సాధ్యమే.

ప్రశ్న - నగర ప్రజలకు మీ పార్టీ ఏం చేసిందంటే ఏం చెబుతారు ?

జ- నెల్లూరు నగరంలో ఒకప్పుడు శివారు ప్రాంతాలు, ఇప్పుడు ప్రధాన కేంద్రాల్లో కాలనీల ఏర్పాటు సిపిఎం కృషితో జరిగినవే. ఆ రోజు మా నాయకులు జక్కా వెంకయ్యతోపాటు అనేక మంది నాయకుల పోరాట ఫలితంగా నెల్లూరు నగరంలో సుమారు 20 వేల మంది పేదలకు ఇంటి స్థలాలు సాధించాం. ఎన్‌టిఆర్ నగర్, సుందరయ్య నగర్, జక్కా వెంకయ్యనగర్, డ్రైవర్స్ కాలనీ, రామచంద్రారెడ్డి నగర్, సుందరయ్య కాలనీ, మన్సూర్ నగర్, మాలకొండారెడ్డి నగర్ ఎన్నో ప్రాంతాల ఏర్పాటుకు సిపిఎం చేసిన పోరాటాలు కారణం. అక్కడ ప్రజలు మంచి ఇంటి నిర్మాణాలు చేసుకున్నారు. 2006 రాష్ట్ర వ్యాపితంగా ఇంటి స్థలాల కోసం పోరాటం జరిగింది. నెల్లూరు నగరంలో ప్రజలు ఉవ్వెత్తున పాల్గొన్నారు. అప్పటి మాజీ సిఎం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం కొత్తూరు వద్ద 5,600 మంది పేదలకు ఇంటి స్థలం ఇచ్చారు. పేదలు ఇళ్లు నిర్మాణం చేసుకొని ఉంటున్నారు. ఇది మా పార్టీ పోరాట ఫలితమే.

ప్రశ్న - ప్రసుత్తం జరుగుతోన్న ఎన్నికల్లో డబ్బు ప్రభావం తీవ్రంగా ఉంది. దీనిని మీ పార్టీ అధిగమించగలదా ?

జ– మాకు ప్రజలకు పని చేయడం మాత్రమే తెలుసు. మా నాయకులు, కార్యకర్తలు సొంత ఖర్చులతోనే ప్రచారం చేస్తారు. కనీస ఖర్చులు తప్ప డబ్బుతో పెద్దగా పని ఉండదు. పదవులున్నా..లేకున్నా పోరాటమే మా మార్గం. అల్లూరు ఎంఎల్ఎగా మా నాయకులు జక్కా వెంకయ్య ఎలా పనిచేశారో జిల్లా ప్రజలకు తెలుసు. చట్టసభలకు వెళితే మరింత ఎక్కువ పనిచేస్తాం. నెల్లూరు నగరంలో గతంలో కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా సిపిఎం సభ్యులు పనిచేశారు. నగర ప్రజల మన్ననలు పొందారు. ప్రభుత్వంతో పోరాడి అనేక సమస్యలను పరిష్కరించుకున్నాం. దీనిని ఎక్కువ మంది ప్రజలు గ్రహించినప్పుడు మార్పు తప్పకుండా వస్తుంది. సిపిఎంకు నెల్లూరు జిల్లాలో ఘనమైన చరిత్ర ఉంది. కృష్ణపట్నం పోర్టు సాధన కోసం, కూలి రేట్ల కోసం, కార్మికుల హక్కుల కోసం,.భూమి కోసం, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల కోసం అన్ని సందర్భాల్లో మా పార్టీ ముందు నిలిచింది. నెల్లూరు నగరంలో మా పార్టీకి ప్రజల మద్దతు ఉందని భావిస్తున్నాం,. ఎక్కువ మంది మా వైపు చూసినప్పుడు మార్పు తప్పదు. ఇండియా బ్లాక్ ద్వార కాంగ్రెస్, సిపిఐ, విసికె పార్టీల మద్దతుతో నెల్లూరు నగరంలో సిపిఎం బరిలో ఉంది. పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి కె.రాజు పోటీ చేస్తున్నారు. ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసి నప్పుడు ప్రజా కలెక్టర్‌గా పేరుంది. మా బ్లాక్‌కు ప్రజల మద్దతు రోజు రోజుకు పెరుగు తుంది. ప్రజలు ఆదరిస్తారని భావిస్తున్నాం.

కావలి అందరినీ ఆదరించింది..!

మొదటి పేజీ తరువాయి

ఎన్‌టి రామారావు ప్రభావం కనిపించినా కావలిలో మాత్రం మళ్లీ కలికి యానాదిరెడ్డి విజయం సాధించారు. టిడిపి అభ్యర్థి వంటేరు వేణుగోపాల్‌రెడ్డిపై గెలిచారు. 1999లో జరిగిన ఎన్నికల్లో వంటేరు వేణుగోపాల్‌రెడ్డి (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి కలికి యానాదిరెడ్డిపై విజయం సాధించారు. 2004లో కాంగ్రెస్‌పార్టీ మాగుంట పార్వతమ్మకు టికెట్ ఇచ్చింది. ఈ ఎన్నికలో మాగుంట పార్వతమ్మ టిడిపి అభ్యర్థి మాదాల జానకీరాం పై గెలిచారు. 2009లో ఎన్నికల్లో బి. మస్తాన్‌రావు (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిపై విజయం సాధించారు. 2014లో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి (వైసిపి) టిడిపి అభ్యర్థి బీద మస్తాన్‌రావుపై విజయం సాధించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విజయం సాదించారు. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికల్లో మూడోసారి వైసిపి తరపున రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పోటీపడుతుండగా, టిడిపి నుంచి కావ్య కావ్య కృష్ణారెడ్డి పోటీ చేస్తున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పసుపులేటి సుధాకర్ బరిలో ఉన్నారు. కావలి నియోజకవర్గంలో పోటీచేసి కలికి యానాదిరెడ్డి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు

నేడు పోస్టల్ బ్యాలెట్‌కు చివరి రోజు ..!

మొదటి పేజీ తరువాయి

ఏర్పాట్లు చేశారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 2352 ఓట్లు , అందులో 5 వతేదీ 30.1 శాతం, 6 వతేదీ 41.96 శాతం, 7 వతేది 22.4 శాతం మొత్తం 94.37 శాతం నమోదైంది. సర్వేపల్లి నియోజ కవర్గంలో 5వతేదీ 30.52 శాతం, 6 తేది 47.95 శాతం, 7 వతేది 19.52 శాతం నమోదైయింది. మొత్తం 94.21 శాతం జరిగింది. ఉదయగిరిలో మొత్తం 2336 ఓట్లు కాగ, అందులో మూడు రోజులకు 94.47 శాతం నమోదైంది. కావలి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2933 ఓట్లు, అందులో మూడు రోజులకు 93.9 శాతం నమోదైయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన ఓట్లను నేడు పోలింగ్ చేయడానికి ఉద్యోగులు సహకరించాలని ఎన్నికల అదికారి హరినారాయణన్ ఉద్యోగులను కోరారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

ప్రజాశక్తి-కావలి

పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మే13నజరగబోయే ఎన్నికలలో అత్యధిక శాతం ఓటర్లు తనకు ఓటు వేసిగెలిపించనున్నారని , ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలు తన వెంటే ఉన్నారంటూ తనకు విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తన గురించి తప్పుడు సమాచారం ప్రజలకు చెబుతున్న తెలుగుదేశం , వైసిపి పార్టీ , అభ్యర్థులకు హెచ్చరికలు జారీ చేశారు తన గురించి తప్పుగా మాట్లాడితే తాటతీస్తానని ,నోరు, ఒళ్లు, దగ్గర పెట్టుకోవాలని మీ అవినీతి అక్రమాలు కావలి పట్టణ, నియోజకవర్గ ప్రజలకు తెలుసునన్నారు. ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా ,క్వారీ మాఫియాల , ద్వారా మీరు ఎదిగిన విధానం కావలి ప్రజలందరికి తెలిసునన్నారు.రాజకీయాల్లో ఉన్నాలేక పోయినా 15 సంవత్సరాల నుంచి తాను ప్రజలకుసేవచేస్తున్నానని మీలాగా డబ్బు కోసం అధికార కాంక్ష కోసం తాను రాలేదని గెలిస్తే సేవ చేస్తా ఓడిపోతే సహాయం చేస్తా అన్న నినాదంతో ముందుకు వెళుతున్న వాడినన్నారు. ,ప్రజలందరూ తను నమ్మి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.



విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీస్

ప్రజాశక్తి-కోవూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్యార్థులకు ఉచిత బస్ సర్వీసును ఏర్పాటు చేస్తామని కోవూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్‌కుమాం రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెంలోని పెద్దూరు హరిజనవాడలో నియోజక వర్గానికి సంబంధించిన మేనిఫెస్టోను ఆత్మీయ సమావేశంలో ప్రజలకు ఆయన వివరించారు.గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్టు గుర్తించి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచితంగా తాగునీరు అందిస్తామన్నారు.అవ్వ తాతలకు ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తామన్నారు. కాంగ్రెసుకు ప్రజల్లో ఆదరణ తగ్గలేదని పేర్కొన్నారుకట్టుబడి పాలెం గ్రామంలో గ్రామస్తులతో ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రజలు ఆయన దృష్టికి అనేక సమస్యలను తీసుకువచ్చారు. గ్రామం ఏర్పడి ఎన్నో సంవత్సరాల గడుస్తు న్నప్పటికీ తమ గ్రామంలో దేవస్థానం లేక అవస్థలు ఎదుర్కొంటు న్నామన్నారు. పాలకులు మారినప్పటికీ తమ కోరిక నెరవేరటం లేదని పేర్కొన్నారు. కోవూరు అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తప్పనిసరిగా రామాలయ అభివృద్ధికి నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఆదేశాలతో కోవూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రజలకు తెలియజేశారు. హస్తం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని వారిని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి

నేహారెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని లేగుంటపాడు గ్రామంలో మంగళవారం నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. తల్లి సునంద రెడ్డి, స్థానిక వైఎస్సార్సీపీ నేత గునపాటి ప్రసాద్ రెడ్డి, పార్టీ నేతలతో కలిసి వైఎస్సార్సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు విజయసాయిరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టో కరపత్రాలు ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. అందులో పొందుపరిచిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ హామీలన్నీ తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. అలాగే ఈ నెల 13 న జరగనున్న పోలింగ్‌లో ఈవీఎం బ్యాలెట్ లో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి క్రమ సంఖ్య 4, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్ రెడ్డి క్రమ సంఖ్య 3పై ప్రజలకు అవగాహన కల్పించి నమూనా పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గడచిన 5 సంవత్సరాల పాలనలో జగనన్న ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించారని, రానున్న ఐదేళ్లలో మరింత సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజలు వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి, జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. గ్రామంలో ప్రజలు నుంచి అపూర్వ ఆదరణ లభించింది. చాలా సంతోషంగా ఉంది. అలాగే జగనన్న పాలనలో ప్రజలు ఎంతో సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో గునపాటి ప్రసాద్ రెడ్డి, పినాక గోపీనాథ్, హిమబిందు, మాధవి వర్మ, పిల్లా సుజాత, బెందాళం పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నేహారెడ్డి

కావలిలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి

స్థానిక ట్రంకు రోడ్డు దగ్గర ఉంటున్న పేద ప్రజలకు మంగళవారం న్యాయవాది, సామాజిక కార్యకర్త రెడ్ క్రాస్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్ తల్లి ఇసకల కన్నెమ్మ 18వ వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పట్టణంలోని పేద ప్రజలకు భోజన పాకెట్స్ అందజేశా మన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P. No.44/2023

పెన్నా శైలజ @ చీమకుర్తి శివ శైలజ - పిటిషనర్

వర్సెస్

పెన్నా శ్రీనివాసులు - రెస్పాండెంట్

నోటీసు

పెన్నా శ్రీనివాసులు, తండ్రి **బాలరాజు,** వయసు 35 సం. డోరు నెం.10-49-56A, కచ్చేరి మిట్ట, కావలి టౌన్ & మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అనువారికి,

ఈ నెంబరున పిటిషనర్ విడాకులకోసం U/S 13 (1) (ia) of Hindu Marriage act కింద పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే09-05-2024దికి** వాయిదా వేయబడియున్నది. కావున ఆదినం పై కోర్టులో **ఉదయం 10.30 గంటలకు** మీరు గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై, నీకు గల అక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీపరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది.09-05-2024ది

ఇట్లు,
ఐ. సాయిప్రసాద్. B.A.,B.L.,
జి.శ్రీనివాసులు
పిటిషనర్ తరుపు న్యాయవాదులు
కావలి, సెల్ : **9247821966**

CHANGE OF NAME

I, SHAIK KHADERVALI(Old Name), Resident of D.No. 25-2-936, Podalakur Road, Sarayi Angadi Center, Pipe line Street, Pragathi Nagar, 4th Line, Nellore City-524004, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **SHAIK KHADER VALI** (New Name) S/o. Late SHAIK ABDUL KHADER.



ప్రచారం నిర్వహిస్తున్న ఎండి ఖలీల్

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని 14వ డివిజన్ ఏ.సి.నగర్, బాలాజీనగర్, పద్మావతి నగర్, శ్రీనగర్, 54 డివిజన్ లక్ష్మీపార్వతి నగర్, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్అహ్మద్ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకు పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరచి మీ బిడ్డగా నన్ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి అయిన వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి, షేక్ సఫియా బేగం, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




ప్రచారం నిర్వహిస్తున్న పొంగూరు రమాదేవి

సంక్షేమం, అభివృద్ధితో సుపరిపాలన...

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

సంక్షేమం, అభివృద్ధి టిడిపి ప్రధాన లక్ష్యమని నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించి సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి లబ్ధిదారులకు చేరుస్తారని మాజీ మంత్రి, టిడిపి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పేర్కొన్నారు . ఆరో డివిజన్ పప్పుల వీధి, పార్క్ సెంటర్, వాటర్ ట్యాంక్ పలు ప్రాంతాలలో, మంగళవారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో నారాయణ నగరంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేశారు, అధికారంలోకి రాగానే చేపట్టబోయే అభివృద్ధి పనులను తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో పార్కులు, రోడ్లు, కాలువలు, మంచినీటి వసతి, నెల్లూరు నగర అభివృద్ధి నారాయణ చేశారని ప్రజలే తెలుపుతున్నారని తప్పకుండా గెలిపించుకుంటామని తెలియజేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలు పేద ,మహిళల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తారన్నారు.ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం రేపటి భావితరాల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ రావాలని, చంద్రన్న అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పించన్ అందించనున్నారన్నారు.మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో, బ్యాలెట్ బాక్స్‌లో నారాయణ ది మూడో నెంబర్ సైకిల్ గుర్తు ఎంపి అభ్యర్థి బ్యాలెట్ బాక్స్‌లో వి,పి,ఆర్‌ది రెండవ నెంబర్ సైకిల్ గుర్తు పైన ఓటు వేయాలని, అభ్యర్థించారు.



ప్రచారం నిర్వహిస్తున్న నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గంలోనే 1000కోట్ల రూపాయలు ఇచ్చిన ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమని కోవూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం చుండు గుంట, తూర్పు అరుంధతీయ వాడ, విఘ్నేశ్వర పురం, కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు, ధనవం తులకు యుద్ధం జరుగుతుందన్నారు.టీడీపీ మోసపూరీ తమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి రావాలని చూస్తుం దన్నారు. కార్యక్రమంలో దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి, పచ్చిపాలరాధాకష్ణ రెడ్డి, శివుని నరసింహులు రెడ్డి వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు

రూ.లక్షల్లో అనధికార మందులు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఆర్ఎంపి క్లినిక్‌లో డంప్ చేసిన లక్షలాధి రూపాయల విలువ చేసే అనధికార ఔషధాల గుట్టును అధికారులు రట్టు చేశారు. వివరాల మేరకు.. డ్రగ్ కంట్రోల్ అధికారులు తోటపల్లి గూడూరు మండలం సాలిపేట సెంటర్లోని ఆర్ఎంపీ క్లినిక్‌పై మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో ఓ గదిలో రహస్యంగా నిల్వ చేసిన లక్షల విలువ చేసే మందులను స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఎంపి ఒక గది నిండా ఫిజీ షియన్ శాంపిల్స్, బిల్లులు లేని మందులు డంప్ చేసి ఉండడాన్ని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరులోని ఓ మెడికల్స్ నుంచి ఈ అనధికార మందులు తె చ్చినట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులకు చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు అధికారులు అతని పై చర్యలు తీసుకుంటున్నారు. ఇంత భారీ స్థాయిలో అక్రమ వ్యాపా రం చేస్తు న్నారని తెలుసుకున్న అధికారులు విస్తుపోయారు. అనధికార ఔషదాలను ఆర్ఎంపి క్లినిక్ అనుకొని ఉన్న మెడికల్స్‌లో లభ్యమైనట్లు జరిగిన ప్రచారం సత్యందూరమని యజమాని వివరణ ఇచ్చారు..

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
బుధవారం 8 మే 2024

కాకర్ల ప్రవీణ ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాకర్ల ప్రవీణ

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని సిద్దన కొండూరులో మంగళవారం మండల టిడిపి ఆధ్వర్యంలో ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్‌ఏ అభ్యర్థి కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటా తిరిగి పంపిణీ చేశారు. టిడిపి సూపర్‌సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఉదయగిరి అభివృద్ధికి తమ సొంత నిధులతో గత రెండు సంవత్సరాలుగా పాటుపడుతున్నామని తెలిపారు. రాబోవు ఎన్నికలలో ఉదయగిరిలో కాకర్ల సురేష్‌ను నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాకర్ల సురేష్ తనయ ధాత్రి, సర్పంచ్ గొల్లిపాటి.భవాని, ఉప సర్పంచ్ పెంచలనరసింహ నాయుడు, నాయకులు గొల్లిపాటి.వెంకటేశ్వర్లు, గంగినేని పద్మ, గొల్లిపాటి.బాల మస్తాన్ నాయుడు, ఆర్.రాము, పోలిశెట్టి అనిల్, డి.రాయుడు, డి.పెద్దకొండల రావు, జి.కోటేశ్వరరావు, పి.మోహన్ రావు, రావిపాటి రాజశేఖర్, చలమచర్ల.నారాయణ, గాలి.ఉమ మహేశ్వర రావు, అంబటి మధుకుమార్, పి.వెంగల్ రావు, టి.మాల్యాద్రి, జనసేన నాయకులు అంబటి మహేశ్వర రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి-సంగం

అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎంపి అభ్యర్థి షేక్ షఫీ అహ్మద్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన పార్టీ అఖిల భారత ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ అని తెలిపారు. సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. దేశంలో ప్రజల ఆస్తులను కొల్లగొట్టడమే ధ్యేయంగా ప్రభుత్వాలు పాలిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విక్రమ్‌రెడ్డిని ఆశీర్వదించండి

ప్రజాశక్తి-అనంతసాగరం

మే 13న జరిగే ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆశీర్వదించాలని వైసిపి యువ నాయకులు చేతన్ రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం జిల్లా వైసిపి సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు కుమారుడు చేతన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేతన్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. విక్రమ్‌రెడ్డి అభివృద్ధి పనులు గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఓటు వేసి ఎంఎల్‌ఏ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బొద్దుకూరు వెంకటేశ్వర్ రెడ్డి, మహేష్ రెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, సోమశిల నాయకులు ముక్కు మస్తాన్ గౌడ్, కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపి ఎన్నికల ప్రచారం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి, ఆత్మకూరు అభివృద్ధి ప్రదాత ఆనం రామనారాయణ రెడ్డి గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని ఎన్‌డిఏ కూటమి నాయకులు అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని 7వ వార్డు పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ వాటి వల్ల ప్రయోజనాలను తెలియజేశారు. ఆత్మకూరు ఎంఎల్ఏ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు ఓట్లు వేసి విజయం చేకూర్చాలని కోరారు. గతంలో ఆనం రామనారాయణరెడ్డి నియోజకవర్గ పరిధిలో జిల్లా ప్రభుత్వ వైద్యశాల, పెన్నా బ్రిడ్జి, పాలిటెక్నికల్ కళాశాల, గురుకుల పాఠశాల, గిరిజన సమీకృత హాస్టల్ అలాగే అనేక అభివృద్ధి పనులను ఆయన హయాంలో చేశారని తెలిపారు. కూటమి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి, కుడుమల సుధాకర్‌రెడ్డి, కాలం బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, జగదీశ్వర్ రావు, తోడేటి వెంకటయ్య, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలో పెద్దకొండూరు గ్రామ పంచాయతీ పెద్దపాడు గ్రామంలో బాబు సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ టిడిపికి ఓటు వేసి ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ఉదయగిరి కోటపై పసుపు జెండా ఎగరేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి.వి.రామారావు, గ్రామకమిటీ అధ్యక్షులు వెళ్ళంకి కొండపనాయుడు, వైస్ ప్రెసిడెంట్ నోటి మాల్యాద్రి రెడ్డి, 258 బూత్ కన్వీనర్ మొక్క హజరత్ రావు, 2257 బూత్ కన్వీనర్ గూడా తిరువెంగళరెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు కొట్టె వెంకటకొండయ్య, బొల్లినేని ఆదినారాయణ, చావా మాల్యాద్రి, బొల్లినేని నిరంజన్, చావా మధు, నోటి రమణారెడ్డి, ద్రోణధులు సురేష్, మద్దినేని జనార్దన్, చావా హాజరాత్ రావు, ఇరుపనేని రవీంద్ర, బొల్లినేని శేషునాయుడు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పడమటి నాయుడుపల్లిలో మంగళవారం టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి తనయ ఆనం కైవల్యారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన తండ్రి రూపొందించిన లోకల్ మేనిఫెస్టో, పార్టీ అధినేత రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఎంపి, ఎంఎల్ఏ అభ్యర్థులకు ఓటువేయాలని అభ్యర్థించారు. ప్రతి ఇంటా తమపై ఎంతో అభిమానం చూపుతున్నారని మీ గెలుపు బాధ్యత తమది అంటూ అభయం ఇస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. తమ గెలుపును పడమటినాయుడు పల్లి ప్రజలు ఎప్పుడో రూఢీ చేశారన్నారు. ఎన్నికల తర్వాత హామీ ఇచ్చిన సోమశిల హై లెవల్ కెనాల్ పి.ఎన్.పల్లి రిజర్వాయర్ నిర్మాణం చెప్పిన మేరకు ప్రతి సమస్య పరిష్కారానికి నిర్ధిష్ట కాల పరిమితితో పూర్తి చేస్తామన్నారు. ప్రచారంలో పడమటి నాయుడు పల్లి ప్రజలు చూపుతున్న ఆదరణపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఆమెవెంట రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజారెడ్డి, స్థానిక నాయకులు మన్నే కొండారెడ్డి (అంగడ) పడచల శ్రీనివాసులు యాదవ్, మన్నె కొండారెడ్డి, కర్యావుల శ్రీనివాసులు యాదవ్, నల్లబోతుల వెంకటేశ్వర్లు, మన్నే వెంకటసుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : ప్రసన్న బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నాడని కోవూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. కొడవలూరు మండలంలోని పెమ్మారెడ్డి పాలెం, బసవయ్య పాలెం, వెంకన్నపురం గ్రామాల్లో పెమ్మారెడ్డి పాలెం యువ నాయకులు బద్దిపూడి సూర్యతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం మంగళవారం చేపట్టారు. కోవూరు ఎంఎల్ఏగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి, కోడూరు విజయకుమార్ రెడ్డి, బద్దుపూడి శాలిని, బద్దిపూడి పుష్ప పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ జెడ్‌పి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం సీతారామపురం లోని తురకపాలెం, హరిజనవాడ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ రాష్ట్రం ఆర్థికంగా గ్రామాలలో అరాచకాలు అందరం చూశామని, అందువల్ల ప్రజలందరూ ఆలోచించి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ గెలిపించి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, మాజీ జడ్పిటిసి సభ్యురాలు కలివెల జ్యోతి, సర్పంచి భాగ్యమ్మ, జిల్లా ఎస్‌సిసెల్ నాయకులు జాషువా, జిల్లా తెలుగు యువత నాయకుడు సింగాల నాగేష్, రాజేష్, కిరణ్, వినోద్ కన్నా తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : బడుగు బలహీన వర్గాల కోసం.. పేద ప్రజల జీవి తాల్లో వెలుగు నింపేం దుకు నారా చంద్ర బాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలలో ప్రవేశపెట్టారని టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేసి లబ్ధిదారుల ఇంటింటికి పంపిణీ చేయిస్తారని మాజీ మంత్రి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె సింధూర పేర్కొన్నారు. స్థానిక 3వ డివిజన్ ప్రశాంతి నగర్, మైపాడు రోడ్డు,ప్రాంతంలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో తన తండ్రి నారాయణ ఈ ప్రాంతంలో తిరిగినప్పుడు వీరి కష్టాలను స్వయంగా చూసి ఇక్కడ సిమెంట్ రోడ్లు,సైడ్ కాలువలు, అండగ్రౌండ్ డ్రెయినేజీ వేయించారని ప్రజలు చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణ, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను సైకిల్ గుర్తుపై ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శైలజ పాల్గొన్నారు.



విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సంగం

మండలంలోని అన్నారెడ్డిపాళెం, సిద్ధీపురం గ్రామ పంచాయతీల్లో వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మేకపాటి విక్రమ్‌రెడ్డికి స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలకు మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ 7 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని, కుటుంబంలో జరిగిన సంక్షేమాన్ని చూసే తమకు ఓటు వేయాలని కోరారు. గత ప్రతిపక్ష ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల పాటు తీవ్ర వర్షాభవం, దుర్భిక్ష్య పరిస్థితులను ప్రజలు ఎదుర్కొన్నారన్నారు. సోమశిల జలాశయంలో చుక్కనీరు లేకుండా పోయిందని, అప్పట్లో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారని తెలిపారు. అయితే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నాలుగు సంవత్సరాల పాటు వర్షాలు పుష్కలంగా కురిశాయని, జలాశయాలు నిండుకుండల్లా మారాయన్నారు. చంద్రబాబునాయుడు గతంలో ఇచ్చిన హామిలను ప్రజలంతా ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. రైతులకు రుణమాఫీ, డ్వాక్రా సంఘాలకు రూ.15వేల కోట్లు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇలాంటి ఎన్నో హామిలిచ్చారని, ఎన్నికల్లో గెలిచిన అనంతరం ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. 1వ తేదీ పింఛను ఇంటికి అందించే వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని, చంద్రబాబునాయుడు చేసిన పని వల్ల వలంటీర్ సేవలు నిలిచిపోవడంతో పింఛను అందుకుంటున్న వృద్ధులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ఎండలకు బయటకు వెళ్లి పించను తీసుకుంటున్న వృద్ధుల్లో గత నెలలో 31మంది, ఈ నెలలో ఏడుగురు మృతి చెందారని, ఈ పాపం చంద్రబాబుకు తలుగుతుందన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, బాల చంద్రా రెడ్డి, సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, రావుల ప్రసాద్ గౌడ్, ముడి మల్లికార్జున రెడ్డి, చందన కుమార్, ఫణీంద్ర రెడ్డి, శంకరయ్య, గంటా నరసింహులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ఉదయగిరి




ఎలక్షన్ డ్యూటీ ఉన్న ఉద్యోగులు తమ ఆర్డర్లతో నేరుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ వేయొచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ మొత్తం 2336 ఉండగా 2207మంది పోస్టల్ బ్యాలెట్‌లను ఇప్పటికే సద్వినియోగం చేసుకున్నారని అలాగే పివిసి సెంటర్ల ద్వారా 20 మంది ఓటర్స్ ఉండగా 13మంది సద్వినియోగం చేసుకున్నారని ఇంకా ఏడుగురు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఉద్యోగులు ఇబ్బందుల కు గురికాకుండా ఉదయగిరి ఆర్.ఒ. కేంద్రాలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్లో 64 మంది సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఇంత వరకు పోస్టల్ బ్యాలెట్ తీసుకుని వారు వెంటనే బుధవారం 8వ రోజు చివరి రోజు కనుక పోస్టర్ బ్యాలెన్స్ సద్వినియోగం చేసుకోవాలనుకునే వారు ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 7 గంటల నుండి 6 గంటల లోపు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పలుచోట్ల వైసిపి ఎన్నికల ప్రచారం



వల్లభనేనిని సన్మానిస్తున్న నాయకులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పాడంటే చేసి చూపిస్తాడని రూరల్ జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం గొల్లపల్లి, చిరివెళ్ల కండ్రికలో ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఎంపి విజయసాయి రెడ్డికి మద్దతుగా రాజేంద్రనాయుడు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ ఎంఎల్ఏ విక్రమ్‌రెడ్డి గత రెండు సంవత్సరాలుగా నిరంతరం ప్రజల్లోని తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ ప్రజల్లో మమేకమై ప్రతి గ్రామంలోనూ ఇప్పటివరకు చేసిన పనులను, భవిష్యత్తులో చేయబోయే పనులను ఆయా గ్రామంలోని ప్రజల అందరికీ తెలియజేసే విధంగా బోర్డులను ఏర్పాటు చేసినట్లు, ఇలా గతంలో ఏ ఎంఎల్ఏ కూడా చేయలేదని తెలిపారు. కాబట్టి గ్రామాల అభివృద్ధి భవిష్యత్తులో కూడా కొనసాగాలంటే వైసిపికే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎంఎల్ఏగా విక్రమ్‌రెడ్డిని, ఎంపిగా విజయసాయిరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల) : పేద వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా చేరువై ప్రతి గడపకు మంచి చేసిన పేదల ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకునేందుకు అందరూ సంసిద్ధులై ఉన్నారని వైసిపి యువ నాయకులు తూమాటి వంశీకృష్ణారెడ్డి తెలియజేశారు. మంగళవారం ఆయన స్వగృహంలో రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై పలువర్గాల నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదల వద్దకి పథకాలు తలుపు తట్టి పంపిణీ చేసిన ప్రభుత్వం భారతదేశంలో ఏదైనా ఉందంటే అది వైసిపి ప్రభుత్వమే అని మళ్లీ వైసిపి ప్రభుత్వాన్ని జగనన్న నాయకత్వాన్ని కోరుకుంటూ ప్రజలందరూ ఓటేసేందుకు సంసిద్ధులై ఉన్నారని తెలియజేశారు. అనంతరం చేజర్ల అరుంధతీయవాడకు చెందిన ఆత్మకూరు చైతన్య వైసిపిలో చేరిన సందర్భంగా కండువా చేసి పార్టీలోకి స్వాగతించారు. ఎస్‌సిసెల్ నాయకులు ఆత్మకూరు వీరస్వామి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి పట్టణం దిలావర్ బావి వీధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిలకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఖీల్జి సలీం, ఉప సర్పంచ్ ముర్తుజ హుస్సేన్, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి ఎస్థాని, మండల కో ఆప్షన్ మెంబర్ సుభాని, వార్డ్‌మెంబర్ ఉప్పుటూరి శీను, పెంచలయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో వడ్డీపాలెంలో జెడ్‌పిటిసి రాపూరు వెంకట సుబ్బారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చిలకా కృష్ణారెడ్డి సచివాలయం కన్వీనర్ కాపూరి సునీత, కాకూరి నరసింహారెడ్డి, సూరనసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని అనుమసముద్రం గ్రామంలో ఎస్‌సి, ఎస్‌టి కాలనీలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్‌ను ముఖ్యమంత్రిగానూ, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయి రెడ్డిని, ఆత్మకూరు ఎంఎల్ఏ అభ్యర్థిగా విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు.

ఓట్లు అమ్మకానికి లేవు..

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఓటర్లను ప్రలోభా పెట్టేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు నగదు, విలువైన వస్తువులు, మద్యం ఇలా అనేకం అందజేసేందుకు సిద్ధం అవుతున్నారు. అటువంటి తరుణంలో ఓటర్లు తమ ఇంటి ముందు 'మా ఇంటిలో ఓట్లు అమ్మకానికి లేవు.. ఎన్నికల సమయంలో ఓట్లు కొనుగోలు చేసే వాళ్లు మాఇంటికి రావద్దు" అని రాసి తగిలించిన బోర్డులు దర్శన మిస్తున్నాయి. నగరంలోని కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో, పొగతోట , వేదాయపాళెం, పొగతోట, స్టోన్‌హౌస్ పేట, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో దర్శనమిస్తున్నాయి.



ఇస్కపాలెంలో దాహం.. దాహం..

- తాగునీటి సరఫరాపై నిర్లక్ష్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



చుక్క నీటిని విడుదల చేయని కొళాయి

ప్రజలకు ప్రభుత్వం అందించాల్సిన మౌలిక వసతులు తాగునీరు, ఆరోగ్యం, పారిశుధ్యం. వీటిలో అత్యంత ప్రాధాన్యత తాగునీటి సరఫరా. అయితే తాగునీటిని సరఫరా చేసే విషయంలో అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా ఓ పంచాయతీలోని సుమారు వెయ్యి కుటుంబాల ప్రజలు దాహార్తితో అల్లల్లాడుతున్న వైనమిది. వివరాల్లోకి వెళితే... తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం పంచాయతీలో గత నెల రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దాంతో నీటికోసం గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. తాగు నీటి ఎద్దడి గురించి గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. తాగునీటి సమస్యపై తక్షణమే స్పందించాల్సిన కార్యదర్శి అందుకు భిన్నంగా అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందు వరకు పుష్కలంగా విడుదలైన తాగునీరు అనంతరం నిలిచిపోవడం గమణార్హం. ఇది తాగునీటిని సరఫరా చేసే విషయంలో అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిలు వెత్తు నిదర్శనం. ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో పరిపాలన ప్రజాప్రతి నిధుల చేతిలో నుంచి అధికారుల చేతుల్లోకి వెళ్లింది. అప్పటి నుంచి తా గునీటి విడుదలకు అంతరాయం ఏర్పడడం గమణార్హం. ఓ వైపు మండుతున్న ఎండలు, మరో వైపు తాగునీటి ఎద్దడి వెరసి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఇస్కపాలెం పంచాయతీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రక్షిత మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం

- రంగు మారి దుర్వాసన వస్తున్న తాగునీరు - వ్యాధులొస్తాయని ప్రజలు ఆందోళన

ప్రజాశక్తి - లింగసముద్రం



రాళ్లపాడు రోళ్లపాడు రక్షిత మంచినీటి పథకం నుండి వస్తున్న నీరు రంగు మారి వాసనతో వస్తున్నాయని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు రక్షిత మంచినీరు గ్రామాలకు ద్వారా సరఫరా జరుగుతుంది. రక్షిత మంచినీరుని శుద్ధిచేసి గ్రామాలకు సరఫరా చేయాల్సి ఉండగా ఆ విధంగా చేయకుండా ప్రాజెక్టులో నీటిని నేరుగా గ్రామాలకు సరఫరా చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.నీటి శుద్ధి జరగకపోవడం వల్ల ఆ నీటిని వాడుకోవడానికి ఉపయోగం లేకుండా పోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ రక్షిత మంచినీటి పథకం నుంచి రెండు మండలాల్లోని 36 గ్రామాలకు నీటి సరఫరా నిత్యం జరుగుతోంది. ఇంత పెద్ద సంఖ్యలో గ్రామాలకు నీటి తరపున జరుగుతున్న నీటిని శుభ్రపరచడంలో పూర్తిగా విఫలం చెందారని ప్రజలు పెదవివిరుస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడంతో గుత్తేదారులు నీటిని శుద్ధి చేయకుండా సరఫరా చేస్తున్నారని చెబుతున్నారు. లింగసముద్రం పంచాయతీలోని వాకమల్ల వారిపాలెం గ్రామంలో నీరు దుర్వాసనతో వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై పలుసార్లు అధికారులకు దష్టికి తెచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో కూడా నీళ్లు స్వచ్ఛంగా రావడం లేదని రంగు మారి వస్తున్నాయని జగనన్నకు చెబుదాంకు చేయడం జరిగింది.అప్పట్లో అధికారులు హడావుడిగా బ్లీచింగ్ తరలించి చేతులు దులుపుకున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అధికారులు స్పందించి రాళ్లపాడు రోళ్ళపాడు రక్షిత మంచి నీరుని శుద్ధి చేసి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

'ఆనం' ఎన్నికల ప్రచారం



ఆనం రామనారాయణరెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని రామానాయుడుపల్లి, రాంపల్లి, నందవరం, పొంగూరు కండ్రిక, భీమవరం, కోన సముద్రం, డిసిపల్లి, కాన్సాహెబ్ పేటలో మాజీ మంత్రి, టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రామనారాయణరెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల ల్యాండ్ టైటిలింగ్‌కు సంబంధించి నల్ల చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో రైతులకు సంబంధించిన భూములు, ఆస్తులు వారివి కావని, ఒరిజినల్స్ అన్నీ జగన్ దగ్గరే ఉన్నాయని రైతుల దగ్గర ఉన్నవి జెరాక్స్‌లు మాత్రమే అని తెలిపారు. ఆస్తికి హక్కుదారులైతే రిజిస్ట్రేషన్ పత్రాలు పట్టాదారు పుస్తకాలు మన దగ్గర ఉంటాయి కానీ జగన్ ఫొటోతో పట్టాదార్ పాస్ పుస్తకాలు జగన్ వద్దనే ఉన్నాయన్నారు. రాజ్యాంగం, రెవెన్యూ చట్టం ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలపై రాజముద్ర ఉండాలన్నారు. మోసపూరిత చట్టాలతో రైతులు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని అసెంబ్లీలో జనాలకు తెలియకుండానే మంత్రులచే ఆమోదింప చేశారన్నారు. ఎంఎల్ఏలు ఎంపిలు ఈ చట్టం గురించి చెప్పమంటే ఎప్పుడో వచ్చిందని అంటున్నారని తెలిపారు. దొడ్డి దారిన ప్రమాదకరమైన ఈ చట్టాన్ని తీసుకువచ్చారని విమర్శించారు. ఆనాడు జగన్ ఎన్నికల సమయంలో ఒక అవకాశం ఇవ్వమంటే ప్రజలు ఇచ్చారని, ఇప్పుడు ప్రమాదకరంగా మారాడన్నారు. విషపూరితమైన కల్తీ మద్యం తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాతున్నారన్నారు. మొదటి, రెండవ సంవత్సరం వైసిపి నాయకులు నదులు వాగులు వంకల్లో ఇసుకను దోచేశారని, నాల్గవ సంవత్సరం కొండలు మాయం అయ్యాయని, ఐదవ సంవత్సరం తెల్లరాయిని దోచేసి చైనా జపాన్లకు పంపారని విమర్శించారు. బ్రిటీష్ వాళ్లు పరిపాలించేటప్పుడు ఈ దారి దోపిడి లేదన్నారు. ఒక్క అవకాశంతోనే ఐదేళ్లలో లక్షల కోట్లు సంపాదించి 30 రాష్ట్రాల్లోకెల్లా జగన్ అత్యంత ధనవంతుడయ్యారన్నారు. ఈ దుర్మార్గపు పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందన్నారు. రూ.3వేలు పెన్షన్ ఇచ్చి రూ.3 లక్షల కోట్లు దోచేసిన దోపిడీ డబ్బుతో ఏమి చేయాలో తెలియక పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఐదేళ్ళ రోడ్డు మీదకు రాకుండా తాడేపల్లి ప్యాలెస్‌లో ఉండి ఇప్పుడు చుట్టూ పరదాలు కట్టుకుని మధ్యలో బస్సులో వస్తున్నారన్నారు. కోడికత్తి గులకరాయి డ్రామాలాడి చంద్రబాబుపై నిందలు వేయగా, గులకరాయితో హత్య చేస్తారా అని ఎద్దేవా చేశారు. చిన్న గాయం అయిన తర్వాత దానికి చేయరాని పనులు చేశారన్నారు. కనకదుర్గమ్మ గుడిలో బంగారు సింహాన్ని దోచేసిన దేవాదాయ శాఖ మాజీ మంత్రి తనకు దెబ్బ తగిలిందని ఒకరోజు ఎడమ కన్ను మరో రోజు కుడి కన్నుకు కట్టు కట్టారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సంవత్సరానికి నాలుగు లక్షల మందికి ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఉద్యోగం రాని నిరుద్యోగులకు ఉద్యోగ భృతి అందజేస్తామని తెలియజేశారు. కుటుంబంలో ఎంతమంది చదువుకునే బిడ్డలు ఉంటే అందరికీ రూ.15వేలు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు రైతు భరోసా ఇస్తానని చెప్పి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పిఎం కిసాన్ రూ.6వేలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.7వేలు మొత్తం రూ.13వేలు తానే ఇస్తున్నానని రైతులను మోసం చేశారని విమర్శించారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఉచితంగా మూడుగ్యాస్ సిలిండర్లు అందజేస్తామని, 18యేళ్లు నిండిన ఆడబిడ్డలకు ఈ ఆధారం లేకపోతే నెలకు రూ.1500 54 సంవత్సరాలు వచ్చేవరకు అందజేస్తామన్నారు. ఆర్‌టిసి బస్సుల్లో మహిళలు ఉచితంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లవచ్చని తెలిపారు. వికలాంగులకు నెలకు రూ.3వేల నుండి రూ.6వేలకు పెన్షన్ పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. రాక్షస రాజ్యాన్ని మహాశక్తి కూటమి అంతమొందిస్తుందని తెలియజేశారు. శ్రీకాకుళం నుండి గుంటూరు వరకు 126మంది ఎంఎల్ఏలు గెలవబోతున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేసి సాగు తాగునీరు అందిస్తామని తెలిపారు. హైలెవెల్ కెనాల్ పూర్తయ్యేందుకు అన్ని వనరులు అందుబాటులో ఉన్న గతంలో ఎమ్మెల్యే దివంగత మంత్రి ఉండి ప్రస్తుత ఎంఎల్ఏ పనులు చేయలేక పోయారని విమర్శించారు. నందవరం నుండి ఉదయగిరి రోడ్డుకు మరమ్మతులు చేయలేక నన్ను విమర్శిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టం బ్రహ్మానందరెడ్డి, ఎన్‌డిసిసి మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, తాళ్లూరి గిరి నాయుడు, టిడిపి మండలాధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు, మాజీ సర్పంచ్ శాఖమూరి నారాయణ, టిడిపి సీనియర్ నాయకులు కోనంకి శ్రీనివాసులు నాయుడు, పరిమి గోవిందయ్య, కొప్పోలు రమణయ్య, వెంకటేశ్వర్లు, జయేంద్ర ప్రసాద్, గుర్రం తిరుపాలు, నారాయణరెడ్డి, వెంగళ్రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉదయగిరి' అభివృద్ధికి మార్పు అవసరం

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గాన్ని పరిపాలిస్తున్న కుటుంబంతో ఉదయగిరి ప్రాంతం జబ్బున పడిందని, దానిని బాగు చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపైన ఉందని టిడిపి నేతలు తెలిపారు. మంగళవారం వింజ మూరు టిడిపి ప్రధాన పార్టీ కార్యాలయం లో ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల సునీల్ ఆధ్వర్యంలో జరిగిన ఆర్ అండ్ బి ఆత్మీయ సమావేశం లో తెలుగుదేశం నేతలు మాట్లాడుతూ 40 సంవత్సరాలు పాలిం చిన కుటుంబంపై విమర్శలు జరగని అభివృద్ధిపై ప్రశ్నలవర్షం కురిపించారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఆర్ అండ్ బి డాక్టర్లను ఉద్దేశించి టిడిపి నాయకులు మాట్లాడుతూ ఉదయగిరికి పట్టిన జబ్బు వదలాలంటే మీరందరూ తెలుగుదేశానికి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుత పాలకులు చేస్తున్న పనులు మీ అందరికీ తెలుసునని, చదువు కున్న మేధావులైన మీరు, పదిమందికి తెలిసేలాగా ప్రస్తుత పరిస్థితులను వివరించాలన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉదయగిరి ఉందని, దానికి కారకులు గత 40యేళ్లుగా పాలిస్తున్న కుటుంబమే అని తెలియజేశారు. కనుక మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు ఉమ్మడి ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థిగా కాకర్ల సురేష్ పోటీ చేస్తున్నారని వారిద్దరని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకర్ల సునీల్, జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ చిరంజీవిరెడ్డి, పార్లమెంట్ వైద్య విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ షేక్ సిరాజ్, గ్రామీణ వైద్యుల సంఘం కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఖాజామియా, ప్రధాన కార్యదర్శి వీల్ నారాయణరావు, ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాజా మొహిద్దీన్, ఎం శ్రీహరి నాయుడు, జి హజరత్ అయ్యా, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

'ఎఎస్ఆర్' కళాశాలలో నూతన కోర్సులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పరిసర ప్రాంతాల విద్యార్థులకు మొట్టమొదటిసారిగా ఇంజినీరింగ్ కళాశాలలోని కోర్సులకు ధీటైన బిసిఎ అండ్ బిసిఎ (డిఎస్) కోర్సులను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన ఎఎస్ఆర్ డిగ్రీ కళాశాల నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి పట్టణ ప్రాంతాలకు, ఇంజినీరింగ్ కళాశాలకు మాత్రమే పరిమితమైన "ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ" కోర్సును ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. "ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ" కోర్సు ప్రాముఖ్యత తెలిసి, ఎంతో మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న ఈ కోర్సును తమ ఎఎస్ఆర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశ పెడుతున్నామన్నారు. అంతేకాకుండా ఆత్మ కూరులో ప్రతి సంవత్సరం నూతన కోర్సులను ప్రవేశపెట్టడం ఎఎస్ఆర్‌తోనే ప్రారంభమైనదని తెలియజేశారు. ప్రతి విద్యార్థిని ఉద్యోగిగా తీర్చిదిద్దడం" తమ కళాశాల లక్ష్యమన్నారు.


స్తంభానికి పిచ్చి మొక్కలు తొలగించిన వైనం

పిచ్చి మొక్కలు తొలగింపు..

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని గొల్లపల్లి ఎస్‌సి కాలనీ సమీపంలో విద్యుత్ స్తంభానికి ఇచ్చే తీగలు వేపుగా అల్లుకుపోయాయి. విద్యుత్ సరఫరాకు సైతం తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అటుగా రాకపోకలు సాగిస్తున్న పలువురు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యాన్ని చూసి ఇదెక్కడి విడ్డూరమో అని ఆశ్చర్యానికి లోనవుతున్నారు. వారు విధులపై చేస్తున్న నిర్లక్ష్యానికి స్తంభానికి పిచ్చి తీగలు అల్లుకోవడమే దృశ్యమే అద్దం పడుతుంది. ఈ తరుణంలో ప్రజాశక్తి దినపత్రికలో మంగళవారం "నిర్లక్ష్యం అల్లుకుంటుంది" శీర్షికన వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. లైన్‌మెన్ కేశవ అల్లుకున్న పిచ్చి తీగలు తొలగించి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చేశారు. ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఇర్లపాడు గ్రామానికి చెందిన 30 టిడిపి కుటుంబాలు మంగళవారం బ్రాహ్మణపల్లిలోని నివాసంలో ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి సమక్షంలో టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వీరికి ఎంఎల్ఎ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీరివెంట మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, జయరామిరెడ్డి ఉన్నారు.



టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం పాత బిట్రగుంటకు చెందిన వైసిపి నేతలు ఉప సర్పంచ్ వాకా ప్రభాకర్ రెడ్డి, వైసిపి ముఖ్య నేత వాకా శివశంకర్ రెడ్డి, తదితరులు వైసిపిని వీడి మంగళవారం టిడిపిలో చేరారు. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీనిస్తున్నామని, బోగోలు టిడిపిలోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు. బోగోలులో రికార్డు మెజారిటీ దిశగా తెలుగు తమ్ముళ్లు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎల్ సుధీర్ బాబు, ఎల్ మాధవరావు, తిరుమలేష్, వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విజయసంకల్పయాత్ర

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని పంచాయతీల్లో బుధవారం విజయసంకల్ప యాత్ర కొనసాగుతుందని మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు దాసర అగ్రహారం, 8.30లకు అన్నవరం, 10గంటలకు గోపన్న పాలెం, 12 గంటలకు కమ్మపాలెం, 1గంటకు సోమవరప్పాడు, 2గంటలకు కొత్తపాలెం, 3గంటలకు బోయలపాడు, 4గంటలకు జలదంకి, 6గంటలకు బ్రాహ్మణక్రాక, రాత్రి8 గంటలకు హనుమకొండ పాలెం విజయ సంకల్పయాత్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ఉదయగిరి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మాజీ ఎంఎల్ఎ ఎంపీ అభ్యర్థుల పరిశీలకులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. కావున మండలంలోని జెడ్‌పిటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సమ్మర్ ఫుట్‌బాల్ క్యాంప్

ప్రజాశక్తి-బిట్రగుంట

బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో కోచ్ నవీన్ ఆధ్వర్యంలో పిల్లలకు సమ్మర్ ఫుట్‌బాల్ క్యాంపెయిన్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని, బిట్రగుంటలో ప్రతి సంవత్సరం బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పిల్లలకు సమ్మర్ ఫుట్‌బాల్ క్యాంపును 30 రోజులు పాటు నిర్వహించి అనంతరం పిల్లలకు ఫుట్బాల్ కిట్టులను, జెర్సీలను అందిస్తారని, సమ్మర్ క్యాంప్‌లో 40 మంది పిల్లలు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ సీనియర్ క్రీడాకారుడు ఎస్.కె ఫయాజ్, నైనాల్, ఎస్ దాని, ఎస్.కె.నూరుల్లా, రాజు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



పొంచి ఉన్న ప్రమాదం..


కరెంటు స్తంభం వాలిఉన్న దృశ్యం (ఫైల్)

- పట్టించుకోని అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం
- భయాందోళనలో గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని జడదేవి జాతీయ రహదారి నుండి గ్రామానికి వెళ్లే మార్గం సమీపంలో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫారం స్తంభం కిందకు వంగి ప్రమాదపు అంచుల్లో ఉండడంతో ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ రోడ్డుపై నిత్యం వందలాదిమంది ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జడదేవి, చెన్నంపల్లి, మంగాపురం, తూర్పు బోయమడుగుల, గువ్వాడి, కాంచెరువు గ్రామాల వారు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. వస్తున్న ఈదురు గాలులకు పొరపాటున స్తంభం విరిగి వైర్లు కింద పడితే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పొంచి ఉన్న ప్రమాదాన్ని అరికట్టేందుకు కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రమాదం జరగకముందే కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని మార్చాలని ఆవేదన చెందుతున్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కాకర్ల సంహేత్

కాకర్ల సంహేత్ ప్రచారం

ప్రజాశక్తి-జలదంకి

టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో పేద ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు రూపొందించారని ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ తనయుడు కాకర్ల.సంహేత్ తెలిపారు. జలదంకి మండలంలోని చోడవరం గ్రామంలో మండల టిడిపి పార్టీ ఆద్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసి సూపర్‌సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. తమ నాన్న కాకర్ల సురేష్‌కు ఓటు వేసి గెలిపించండని కోరారు. మీరు వేసే ఓటు ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి.ప్రభాకర్ రెడ్డి మంచి సేవాభావం కలిగిన వ్యక్తి అన్ని ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాకర్ల. సంహేత్ మిత్రుడు మాలేపాటి.మనస్ తేజ్, టిడిపి నాయకులు జాజుల.శివరామయ్య, మర్రి రామారావు, గడ్డం రమణారెడ్డి, సూరే.శ్రీనివాసులు రెడ్డి, ఎం.మదన్, గువ్వల వెంకట రామిరెడ్డి, మర్రి మనోహర్, జనసేన నాయకులు ఇమ్రాన్, రఫీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపితోనే ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నంలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తమకు ఓటును వేయాలని కోరుతు బ్యాలెట్ నమూనాను చూపి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గంగపట్నం హరిజవాడ వాసులు డ్రెయినేజీ వ్యవస్థ, ఇళ్ళ స్థలాల లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నరన్నారు. వైసిపి ప్రభుత్వంలో గడిచిన 5యేళ్ల పాలనలో ఒక్క అభివృద్ధి పనీ హరిజన, అరుంధతీయ వాడలలో జరగలేదన్నారు. యువతకు ఉపాధిలేక బయట ప్రాంతాలకు వెళ్లడం బాధాకరంగా ఉందన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి ప్రశాంతిరెడ్డికి విజయాన్ని అందిస్తామన్నారు. కొండూరు వెంకటరమణారెడ్డి, బోద్దుకూరు సుధీర్, గుండాల కృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి, ముష్టిగుంట శంకర్, మర్లపాటి లోకేష్, చింతల విజయమ్మ, గెడ్డం హర్షవర్ధన్ పాల్గొన్నారు.



ప్రసన్నా..బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయొద్దు

ప్రజాశక్తి-కోవూరు

రాజకీయమంటే గ్రావెల్, ఇసుక కొల్లగొట్టడం కాదు బుచ్చిరెడ్డి పాళెం ప్రచార సభలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తాను వద్దని వారించినా తనింటికి వచ్చి టిడిపి కండువా కప్పుకున్న బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ సుప్రజను ప్రసన్న బ్లాక్ మెయిల్ చేసి బలవంతంగా ప్రచారంలో తిప్పుకుంటున్నారని ప్రశాంతి రెడ్డి ఆరోపించారు. ప్రసన్న కుమార్ రెడ్డి గ్రావెల్, ఇసుక దోచుకోవడంపై చూపించిన శ్రద్ధ ప్రజాసమస్యల పరిష్కారంలో చుపించి ఉంటే కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెంది ఉండేదన్నారు కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డితో కలిసి బుచ్చి పట్టణంలోని 6,7,8,9 వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రశాంతి రెడ్డికి టిడిపి మిత్రపక్ష బిజెపి, జనసేన కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు.


ప్రచారంలో కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

అబద్దాలకోరు ప్రసన్న కుమార్ రెడ్డికి కోవూరు నియోజకవర్గ ప్రజలు రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నాకు రాజకీయాలు తెలవవు అంటున్నారు. వీలైనంత వరకు ప్రజలను ఆదుకోవడం తప్ప గ్రావెల్ ఇసుక దోచుకునే ప్రసన్న మార్కు రాజకీయాలు తనకు తెలియవన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఆయన అనుచరులు చేస్తున్న అరాచకాలతో ప్రజలు భయభ్రాంతుల మధ్య బతుకుతున్నారన్నారు. ఆరు సార్లు గెలిచిన అవినీతిపరులను ఇక సాగనంపాలని ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. బుచ్చిపట్టణంలోని బుడిపల్లి కాలువకు సంబంధించి 93 కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు పెట్టి కనీసం పూడిక కూడా తీయకుండా కాంక్రీట్ వాల్ నిర్మించారని టిడిపి అధికారంలోకొచ్చాక మింగినదంతా కక్కిస్తానన్నారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైంది. పడుగుపాడు శ్మశానం ఆక్రమించేశారన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక కబ్జాదారుల భరతం పడతానన్నారు. బుచ్చి పట్టణంలో ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా సురక్షిత తాగు నీరు సరఫరా చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చాక అమలు చేయనున్న సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరించారు. ప్రసన్న అరాచక పాలన అంతమై కోవూరు నియోజకవర్గం సుఖశాంతులతో ఉండాలంటే సైకిల్ గుర్తుపై మీ పవిత్రమైన ఓట్లు వేసి తనను కోవూరు ఎమ్మెల్యేగా తనను నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ప్రశాంతి రెడ్డి గెలుపు కోసం ప్రచారం

ప్రజాశక్తి-కోవూరు

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయాన్ని కోరుతూ మంగళవారం గౌడ సంఘం నాయకులు కొడవలూరు మండల పరిధిలోని చలివేంద్ర గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలతో మాట్లాడారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుడు దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంతి రెడ్డి గెలుపు తథ్యమని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ఎన్నుకుంటే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి వీలవుతుందని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వేమిరెడ్డి ప్రశాంతిని గెలిపించుకోవాల్సి ఉందన్నారు.


ప్రచారంలో కావలి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి

జిల్లా అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి–నెల్లూరు

ఓటేవేసే ముందు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మీకు, ప్రజలకు మంచి జరిగిందా లేదా అన్నది ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ యువనేత,పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి కుమార్తె నేహారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం నెల్లూరు రూరల్ పరిధిలో మంగళవారం శ్రేయ రియల్ ఎస్టేట్స్ అసోసియేట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో తన తల్లి సునంద రెడ్డి,పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నగర మేయర్ స్రవంతిలో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయడం వైఎస్సార్‌సీపీ సిద్ధాంతమని, 2019లో ఇచ్చిన హామీల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 99 శాతం నెరవేర్చారని అన్నారు. నెల్లూరు అభివృద్ధికి తన తండ్రి విజయసాయి రెడ్డి ఒక విజన్ తో ముందుకెళ్తున్నారని, చరిత్రలో ఏ పార్లమెంట్ నియోజకవర్గంలో జరగని విధంగా నెల్లూరుకు ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించారని అన్నారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తారన్నారు. ఇప్పటివరకు పరోక్ష రాజకీయాల్లో ఉండి ఇప్పుడు సొంత జిల్లాలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం సంతోషంగా ఉందన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, పార్లమెంటరీ పార్టీ నేతగా విజయసాయి రెడ్డి కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తేవడానికి చేసిన ప్రయత్నాలు, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు ఆయన చేసిన పోరాటం, అనుభవం దృష్టిలో పెట్టుకొని నెల్లూరు అభివృద్ధికి ఒక విజన్ తో ముందుకెళ్తున్న నేపథ్యంలో ఎంపిగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. పుట్టిన జిల్లా రుణం తీర్చుకుంటారని, నెల్లూరుకు అన్ని విధాలుగా అభివద్ధి చేస్తారన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. మరింత అభివృద్ధి చేసేందుకు అతనిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాల పరిపాలన, చంద్రబాబు గతంలో చేసిన పరిపాలనతో పోల్చి చూసుకోవాలని కోరారు. ఇచ్చిన హామీల్లో ఎవరు ఎంత శాతం నెరవేర్చారో పోల్చిచూసుకోవాలని కోరారు. ప్రత్యర్థి కూటమి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ రెడ్డి హయాంలో జరిగిందేంటి, తన హయాంలో జరిగిన అభివృద్ధి పోల్చిచూసుకోవాలని కోరారు. తాను మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా, ఒక సారి మంత్రిగా పనిచేశానన్నారు. కేవలం 9 నెలల కాలంలో రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటులో గళం విప్పి, రాష్ట్రానికి కేంద్రం నుంచి అనేక నిదులు తెచ్చిన అపార అనుభవశాలి విజయసాయిరెడ్డితో ప్రత్యర్థి కూటమి అభ్యర్థి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో ప్రజలు పోల్చిచూసుకోవాలని కోరారు.కార్యక్రమంలో నగర మేయర్ స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసిపి రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

ప్రజాశక్తి- కావలి రూరల్

దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మన రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిందని, ప్రజల భూములను కాజేసేందుకే కుట్రపన్నిందని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చౌదరిపాలెంలో ఆయన టీడీపీ, జనసేన నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామస్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బండి పైకి ఎక్కి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి ఆయనకు హారతులు పట్టారు. చౌదరిపాలెం టీడీపీకి కంచుకోట కావడంతో గ్రామం మొత్తం తరలి వచ్చి తమ మద్దతు తెలుగుదేశం పార్టీకి ఉంటుందని, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటామని తెలిపారు. ఈసందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ చౌదరిపాలెం గ్రామాన్ని మున్సిపాలిటీ నుండి వేరు చేయిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆవుల రామకృష్ణ, బొట్లగుంట శ్రీహరి నాయుడు, కండ్లగుంట మధుబాబు నాయుడు, గోరంట్ల రాంబాబు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణానికి చెందిన వైసీపీ ముఖ్య నేత, విశ్వబ్రాహ్మణ సంఘం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు కోటిలింగం ఆచారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. ఆలా శ్రీనివాసులు, దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎన్డీఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ ఉదయగిరి రోడ్డు విట్స్ ఇంజినీరింగ్ కళాశాల సెంటర్ లో విద్యార్థులకు, పాదచారులకు, ద్విచక్రవాహన దారులు తదితరులకు హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘని బాషా మజ్జిగ పాకెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఘనీభాష మాట్లాడుతూ తనకు మంచిమిత్రుడైన తెలిపారు.

అవ్వా తాతలకు రూ.4వేలు పెన్షన్

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

టిడిపి అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు అవ్వా, తాతలకు నెలకు 4 వేల రూపాయల పెన్షన్ పెంచడంతోపాటు ఏప్రిల్, మే, జూన్ పెన్షన్‌కు 1000 రూపాయలు కలిపి జులైలో మొత్తం 7000 రూపాయలు ఇంటి వద్దకే అందిస్తారని. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. 25వ డివిజన్లోని వివిధ ప్రాంతాలలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. ఈ కష్టాలు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తులకు ఓటు వేయవద్దని, నిత్యం మీ కోసం అందుబాటులో ఉండే తనను దీవించాలని ప్రజలను కోరారు . మహిళలకు ఉచితప్రయ ఉచిత ప్రయాణ బస్సు సౌకర్యంతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. చంద్రబాబు తోనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని సంపదను సృష్టించి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తారన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించాలన్నారు.


మాట్లాడుతున్న రూరల్ టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

: 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ప్రభంజనం సృష్టిస్తుందని ఆత్మకూరు జెసిస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఒకటోవార్డు పరిధిలోని గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలోని ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలతో న్యాయం చేసిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేసి ధైర్యంగా ఓటు అడిగే నైతిక హక్కు ఒక్క వైసిపి ప్రభుత్వానికి ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖర్, ఏటూరు సుధాకర్ రెడ్డి, హజరత్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సురేష్ రెడ్డి, బ్రహ్మనాయుడు, నాగరాజు, శ్రీనివాసులు, వెంకట కృష్ణారెడ్డి, పెంచలయ్య, తదితరులున్నారు.



బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పీపుల్స్ మేనిఫెస్టో బుక్ లెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాలలో మంగళవారం జెవివి జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనునాయక్, విద్యాచరణ్, మోహన్ రెడ్డి, కిషోర్ , వంకదారి శ్రీను జెవివి "పీపుల్స్ మ్యానిఫెస్టో"ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు కేవలం ఓట్ల కోసం ప్రచార ఆర్భాటం, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివద్ధి అంటూ కేవలం నినాదాలకే పరి మితం కావడం జరుగు తుందన్నారు. ఇలాకాకుండా విద్యా ర్థులకు నాణ్యమైన విద్య, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడం, వారిని మద్యం- మాదక ద్రవ్యాలకు దూరం చేయడం చేయాలన్నారు. ప్రజలను అధిక ధరల నుంచి విముక్తి చేయాల న్నారు. వారికి కల్తీ కలుషితం లేని ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిం చాలన్నారు. విషపూరిత కాలుష్య పరిశ్రమల నుంచి రక్షణకల్పిం చాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. గ్రామీణ వ్యవసాయ అభివద్ధికి, శాస్త్రీయ సాంకేతిక రంగాల అభివద్ధికి కషి చేయాలన్నారు. ప్రజల్లో మూఢ నమ్మకాలను తొలిగించి వారిలో శాస్త్రీయ దక్పథం కలిగిం చాలన్నారు. ప్రజల్లో ఈ మానిఫెస్టో, కరపత్రాల ద్వార అవగాహన కన్పించడం జరుగుతుందని, నిజమైన అభివద్ధికే ఓటు వేయాలని ప్రజలను కోరతామన్నారు.



మాట్లాడుతున్న మైనారిటీ సంఘాల నాయకులు

బిజెపి పాలనలో ముస్లిములకు అన్యాయం

ప్రజాశక్తి-నెల్లూరు :ఎన్నికల ప్రచార సభల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తాము ఎన్‌డిఎలో ఉన్నా ముస్లిములకు అండగా నిలుస్తామని ప్రకటిస్తూ న్నారన్నారని, అయితే గత పదేళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం ముస్లిములకు చేసిం దేమిటో చెప్పాలని జమియతే ఉలమా, మజ్లీస్ ఏ ఉలమా సంఘాల మైనార్టీ నాయకులు ప్రశ్నిం చారు. మంగళవారం నగరంలోని ప్రముఖ హోటల్లో వారు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు వైసిపికి ఉంటుందని జమియతే ఉలమా, మజ్లీస్ ఏ ఉలమా సంఘాల మైనార్టీ నాయకులు ప్రకటించారు. బిజెపి పదేళ్ల నుంచి మైనార్టీలకు చేసింది శూన్యమ న్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వ్యవహరి స్తున్న సమ యంలో నరేంద్రమోడి ఉగ్రవాది అని పేర్కొని నేడు విశ్వ గురువుగా పొగడటం నవ్వుపుట్టి స్తుందన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలల్లో మైనార్టీల మీద ఎటువంటి దాడులు జరిగాయో ప్రపంచం మొత్తం చూసిందన్నారు. అటువంటి పార్టీతో టిడిపి నాయకులు పొత్తు పెట్టుకోని మైనార్టీలను తాము కాపాడుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఎపిలో అధికారంలోకి వస్తే ముస్లిములకు ఉన్న 4 శాతం రిజర్వేషన్ తొలగిస్తామని బిజెపి నాయ కులు ప్రకటిం చారన్నారు. ఇటువంటి పరిణామాల నేపథ్యంలో మైనార్టీలు వైసిపి అభ్యర్దుల గెలుపుకోసం పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. నాయకులు సుభాన్ , జాకీర్ , ఖలీద్ సునావుల్లా , హన్నన్ ఉన్నారు.

అందుబాటులో ఉండే అభ్యర్థిని ఆదరించండి..

ఇండియా బ్లాక్ సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు :గడిచిన 40 సంవత్సరాలుగా ప్రజాసమస్యలపై పోరా టాలు, ఉద్యమాలు చేస్తూ ప్రజలకు ఎల్లవేళలా జిల్లాలోనే అందు బాటులోని ఏకైక పార్టీ సిపిఎం అని, అటువంటి పార్టీ నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మూలం రమేష్ అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఎన్నికల బరిలో నిలిపిందని ఓటర్లు ఒక్క సారి ఆలోచన చేసి ఆదరించాలని సిపిఎం జిల్లా నాయకురాలు దుగ్గిరాల అన్న పూర్ణమ్మ పిలుపు నిచ్చారు. మంగళవారం 10,11 డివిజన్ల పరిధిలో సిపిఎం ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఈ కార్యక్ర మంలో పాల్గొన్నా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అనేక రాజకీయ పార్టీలు అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ఇబ్బడిముబ్బడిగా నగదు, మద్యం, చీరలు పంపిణీ చేస్తున్నార న్నారు. వైసిపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో గ్యాస్ ధరలు పెరిగినా..విద్యుత్ ఛార్జీలు.. ఇంటి పన్నులు పెరిగినా.. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కావాలన్నా ప్రభుత్వంతో పోరా టం చేసింది సిపిఎం మాత్రమే అన్నారు.

ఇండియా బ్లాక్ సిపిఎం నగర అభ్యర్థి మూలం రమేష్ మాట్లాడుతూ అధికారంలో లేకపోయిన నిరంతరం ప్రజల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏదైతే చెబుతుందే దానిని తూచాతప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కరోనా సమ యంలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరించిన సమయంలో వలస కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసింది, ఆహార పదార్ధాలు పంపిణీ చేసింది, వసతి కల్పించింది సిపిఎం మాత్రమే అన్నారు. ఈ విషయం ఈ ప్రాంత వాసులందరికి తెలుసన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టింది ప్రజాసంఘాలు, సిపిఎం మాత్రమే అన్నారు. నగరంలోని 54 డివిజన్లలో అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఉన్నప్పటికీ వారు ఏనాడు కౌన్సిల్ సమా వేశంలో ప్రజాసమస్యలపై మాట్లాడిన సందర్భాలు లేవన్నారు. కేవలం వారి ఉనికిని కాపాడుకునేందుకు , వ్యక్తిగత లాభాల కోసం మాత్రమే పనిచేసుకునా న్నరన్నారు. అటువంటి సమయంలో ప్రజా



ఎన్‌టిఆర్ నగర్‌లో ప్రచారం చేస్తున్న మూలం రమేష్

సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసింది.అనేక ఆందోళనలు చేపట్టింది సిపిఎం మాత్రమేనన్నారు. ప్రజలు ఆలోచన చేసి అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి అయిన తన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం, పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె.రాజు ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు మన్నూరు భాస్కరయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, స్థానిక సిపిఎం శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, పలువురు ప్రజా నాట్యమండలి సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు, కర్షకులు, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

49,50 డివిజన్లలో జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, అల్లాడి గోపాల్, నాయకులు గండ వరపు శ్రీనివాసులు, జి.సుధీర్, పామంజి మణి, పర్చూరు ప్రభాకర్, నరేష్, శేషం సుదర్శన్, గండవరపు బుజ్జయ్య, నూకల పాటి నాగరాజు, షేక్ కాలేషా, నూకలపాటి మోహన్, టి నారాయణ, శ్యామ్ రావు, శేషయ్య పాల్గొన్నారు.

40, 43వ డివిజన్లలో..సిటీ నియోజ కవర్గంలో ఇండియా బ్లాక్ బలపర్చిన సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, ఎంపీ అభ్యర్థి కె. రాజులను గెలిపించాలని కోఉతూ 43వ డివిజన్ లో ప్రచారం నిర్వహించారు. ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. సురేష్ రూరల్ కార్యదర్శి ఎం సుధాకర్ ఆటో కార్మికులు పాల్గొన్నారు. 40వ డివిజన్‌లో లాలాతోట, ధర్మరాజుల గుడి వీది, యాదవ్ వీధి, పల్లిమిట్ట, నెక్లెస్ రోడ్డు, కోనేటిమిట్ట తదితర ప్రాంతాల్లో సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండప్రసాద్, ఎన్.మాలకొండయ్య, నిప్పోబాషా, యు.గోపాల్, ఎస్‌కె ఖాదర్‌బాషా, కొండా రెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లికార్జున, నారా యణరెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల్లో ఎటు వంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ప్రశాం తంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులకు దీపక్ మిశ్రా పోలీస్ అధికారులను ఆదేశిం చారు. మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు పోలీసు అది కారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు మాట్లా డుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వ హణ పారదర్శకంగా జరిగేలా పోలీసు అధికారులు పనిచేయాలన్నారు. సాధా రణ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పిం చాలని సూచించారు. ఎన్నికల్లో రాజకీ యాలకు,కుల మతాలకు అతీతంగా పోలీసు అధికారులు పనిచేయాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు శాంతియుత వాతావరణం ఎన్నికల నిర్వహించడానికి పోలీస్ అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు గుంపులుగా నిలబడి ఉండ కుండా ప్రశాంతంగా ఓటుకు వినియో గించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ పూర్తయిన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌కు పటిష్టమైన భద్రత కల్పిం చాలన్నారు. పోలింగ్ కేంద్రాల నుంచి స్ట్రాంగ్ రూములకు వెళ్లే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల



మాట్లాడుతున్న ఎన్నికల ఉన్నతాధికారులు

వాహనాలు మార్గమధ్యంలో ఆపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు స్ట్రాంగ్ రూములకు తీసుకెళ్లే వాహనాలకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ ఎం.హరి నారాయణన్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజ కవర్గంలో 8 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా పోలింగ్ నిర్వహిం చడానికి 2,470 కేంద్రాలను ఏర్పాటు చేశామ న్నారు. జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడంతోపాటు ఒకే ప్రాంతంలో మూడు, నాలుగు పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎస్.పి ఆరిఫ్ హ ఫీస్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా 18 చెక్ పోస్టను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో3ఎస్.ఎస్.టి మరియు 3ఎఫ్.ఎస్.టి టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 450 సమస్య పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పోలీస్ సిబ్బందితో పాటు ఎన్.ఎస్.ఎస్ , ఎన్. సి.సి వాలంటీర్ల సేవలను వినియో గించు కుంటా మన్నారు. జిల్లాలో ఎన్నికల సందర్భంగా పోలీసు ప్రణాళికను జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముందుగా కమాండ్ కంట్రోల్ రూమ్ లో జరుగుతున్న కార్యక్ర మాలను రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు పరిశీలించారు. జిల్లా ప్రత్యేక పోలీస్ పరిశీలకులు అశోక్ టి దూదే, గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాటి, ఏఎస్‌పి సిహెచ్ సౌజన్య, నగర డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, రూరల్ డిఎస్‌పి వీరాంజ నేయరెడ్డి, కావలి డిఎస్‌పి ప్రసాదు, ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి ,కందు కూరు డిఎస్‌పి ఎ.శ్రీనివాస్, ఏ.ఆర్ డి.ఎస్.పి పి. వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ డిఎస్‌పి ఎ. శ్రీనివాసులు ఉన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం

ఎన్నికల ప్రచారంలో భాగంగా లింగసముద్రం వచ్చిన బుర్రా మధుసూదన్ యాదవ్ సతీమణి బుర్రా లక్ష్మికి వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళ వారం ఆమె లింగసముద్రంలోని మెయిన్ సెంటర్, బీసీ కాలనీలో ఇంటింటికి తిరిగి తన కుమారుడు బుర్ర సాయితో కలిసి ప్రచారం చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు. అర్హులం దరికీ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు కందుకూరు నియోజకవర్గ అభివద్ధి వైపు నడిపించేందుకు బుర్రా మధుసూదన్ యాదవ్ కషి చేస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఎంఎల్‌ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎంపి అభ్యర్థి విజయ సాయిరెడ్డిలను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య, వైసీపీ మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి కష్ణారెడ్డి వైసిపి నాయకులు బక్క ముంతల ఓంకారం, మాచేపల్లి మాల్యాద్రి, పి రామకష్ణారెడ్డి, కొరివి రాజశేఖర్ రెడ్డి, సంగా కష్ణయ్య పాల్గొన్నారు.

నెల్లూరు :12వ డివిజన్‌లోని వావిలేటిపాడు ముస్లిం పాళెం (దిబ్బ) ప్రాంతంలో రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేయాలని ఆ డివిజన్ ఇంచార్జ్ స్రవంతి జయవర్ధన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ప్రభావం ఆ పార్టీ విజయానికి పునాది అన్నారు.ఈ ప్రాంతం అభివద్ధి చెందాలంటే రురల్ శాసన సభ్యులుగా ఆదాల ప్రభాకర్ రెడ్డి ని, నెల్లూరు పార్లమెంటు సభ్యులు గా వేణుంబాక విజయసాయిరెడ్డిని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. 12 వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటంరెడ్డి వేణు రెడ్డి కరిముల్లా,సమద్,నజీర్ అహ్మద్,సమీ,జమీర్, నారాయణ రెడ్డి,సందాని, భక్తవత్సల రెడ్డి, పెంచలయ్య ఉన్నారు.



ప్రచారం చేస్తున్న బుర్రా సతీమణి

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం

పెద్దపవనిలోని మిట్టపాలెంలో మంగళవారం టిడిపి నాయకులు ఆ పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తరపున ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును,నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఆరు గ్యారంటీల గురించి వివరించారు.సంక్షేమ పథకాలు అభివద్ధి రెండిటిని సమానంగా నడిపించాలంటే టిడిపి ప్రభుత్వం రావాల్సిన అవసరముందన్నారు. మాజీ సర్పంచ్ సయ్యద్ నాయాబ్, గ్రామ టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ సయ్యద్ నాయబ్,షేక్ రఫీ,రామిశెట్టి మాలకొండయ్య పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు